కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.27 వంకాయ రూ.40, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.41, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.50, చామగడ్డ రూ.23, మునగ రూ.50, కందగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.23, కీర రూ.18, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

8న మాయాబజార్ నాటక ప్రదర్శన

వనస్థలిపురం: వనస్థలిపురం హెచ్‌ఎండీఏ ఓపెన్ ఆడిటోరియంలోని సురభి థియేటర్‌లో ఈ నెల 8న సాయంత్రం 4.30 గంటలకు శ్రీ వినాయక నాట్య మండలి ఆధ్వర్యంలో మాయాబజార్ నాటకం ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ప్రవేశం ఉచితమని, నాటకాభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సామ రమణారెడ్డి

చంపాపేట: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఎస్‌జీఆర్ కాలనీలో ఉన్నం రమేష్ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు జ్యోతి చికెన్ మార్కెట్ నిర్వాహకుడు ఉన్నం వేణుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెక్కం లక్ష్మీనారాయణ, ప్రకాష్, భానుక రమేష్, విజయ్‌బాబు, అశోక్‌రాజు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కారిస్తాం



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న అధికారులు

ఎల్‌బీనగర్: బీఎస్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ నుంచి హరిహరపురి కాలనీ వరకు ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని బుధవారం కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి చేసిన ధర్నాకు జలమండలి అధికారులు స్పందించారు. డైరెక్టర్ శ్రీధర్, ఈఈ రమేష్‌బాబులు కార్పొరేటర్‌తో కలిసి గురువారం డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, జలమండలి సీజీఎం నాగేందర్, జీఎం బలరాంరాజు, వనస్థలిపురం సీఐ మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పోలీసు రక్షణలో తప్పిపోయిన బాలుడు



హయత్‌నగర్: మతిస్థిమితం సరిగ్గా లేని ఓ బాలుడు తప్పిపోయిన బాలుడు పోలీసుల రక్షణలో ఉన్నాడు. హయత్‌నగర్ కుంట్లూర్ రోడ్డులో మతిస్థిమితం సరిగ్గా లేని ఓ 12 ఏళ్ల బాలుడు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో గుర్తించిన పోలీసులకు స్టేషన్‌కు తీసుకొచ్చారు. కుటుంబీకులు, తెలిసిన వారుంటే పోలీస్‌స్టేషన్‌కు రావాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హస్తినాపురం: హోటల్‌లో పనిచేసే కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..సాహెబ్‌నగర్‌లో ఉన్న లక్కీఫాస్ట్ ఫుడ్, బిర్యానీ సెంటర్‌లో అస్సాం రాష్ట్రానికి చెందిన రాహుల్ (35) చెఫ్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 1న రాత్రి రాహుల్ మద్యం తాగి వచ్చి ఉన్న తాను ఉండే గదిలో పడుకున్నాడు. ఉదయం యజమాని వచ్చి చూసేసరికి రాహుల్ మృతి చెంది ఉన్నారు. హోటల్ యజమాని గమ్మడాల నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



గౌడబస్తీలో ఏర్పాటు చేసిన మండపంలో బీజేపీ కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి, అరుణ పూజలు



వెంకటాద్రి వద్ద సామ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..



దిల్‌సుఖ్‌నగర్: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పూజలు



వాసవి కాలనీలో మహా గణపతి పూజలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఎస్‌ఈ లక్ష్మీనారాయణ



ఓల్డ్‌మలక్‌పేట రేస్‌కోర్స్ రోడ్ శ్రీవినాయక ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..



అక్బర్‌బాగ్‌లో..



వినాయకుని వద్ద పూజలు చేస్తున్న బృందవన్ కాలనీ యువజన సంఘం నాయకులు



ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి



జడ్జెస్‌కాలనీ ఫేజ్-1లో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విఠల్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

గణపయ్యా.. దీవించయ్యా

గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆయా మండపాల్లోని బొజ్జ గణపయ్యలను భక్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించి పత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారాయి.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



జేజేవై అసోసియేషన్ వద్ద..



గణపతి పూజలో పాల్గొన్న జిన్నారం విఠల్‌రెడ్డి...



చైతన్యపురి వికాస్‌నగర్ కాలనీలో...



త్రివేణీనగర్ కాలనీ మండపంలో పూజల్లో పాల్గొన్న కాలనీవాసులు



శివాంజనేయ మందిర మండపంలో పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ



జై భగత్‌సింగ్ యూత్ అసోషియేషన్ మండపంలో పూజల్లో పాల్గొన్న డీసీపీ చైతన్యకుమార్



దిల్‌సుఖ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలో శ్రీగణేష్ యువ భక్తమండలి ఆధ్వర్యంలో..



కొత్తపేట్‌లో గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా



ఆర్‌కేపురంలోని గణనాథుడిని దర్శించుకున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అందెల శ్రీరాములు



ఆర్‌కేపురంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్న, ఉపేందర్‌రెడ్డి

అన్న ప్రసాద వితరణకు బియ్యం అందజేత



తాళ్ల మహేందర్‌ను సన్మానిస్తున్న ఈఓ లావణ్య

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి హాజరయ్యే భక్తులకు అన్నప్రసాద వితరణకు స్థానికుడు తాళ్ల మహేందర్ తాను నిర్వహిస్తున్న మండల పూజ ముగింపు సందర్భంగా 26 క్వింటాళ్ల బియ్యం , రూ. 2 లక్షల నగదును గురువారం ఆలయ ఈఓ లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహేందర్‌ను వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, సభ్యులు తోకటి కిరణ్, సంతోష్‌కుమార్, ఎనుముల రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఆలయ అర్చకులు అంబాప్రసాద్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, సంతోష్‌శర్మ, సిబ్బంది వెంకటయ్య, రమాదేవి పాల్గొన్నారు.

లింక్ రోడ్డు నిర్మాణానికి చర్యలు



జెడ్సీ కేశవ్ పాటిల్‌తో చర్చిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ భాగ్యలతా కాలనీ నుంచి వనస్థలిపురం ఎఫ్‌సీఐ కాలనీ, వెంకటరమణ కాలనీల మీదుగా జీఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద సాగర్ రహదారికి అనుసంధానం అయ్యే రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. గురువారం సంబంధిత రోడ్డు మార్గాన్ని ఆయన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ.. కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు లింక్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

శుభాకాంక్షలు

నాగోలు: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్రం శేఖర్‌కు ఎల్‌బీనగర్ నియోజకర్గం బీఎస్పీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఇబ్రం శేఖర్‌తో బీఎస్పీ పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం వస్తోందని ధీమా వ్యక్తం చేశారు.



ఇబ్రం శేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవీందర్..

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మీర్‌పేట: పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ డిమాండ్ చేశారు. గురువారం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అవసరాల నిమిత్తం అప్పటి కమిషనర్ ఆరు నెలల క్రితం 34 మందిని కాంట్రాక్ట్ పేరుతో విధుల్లోకి చేర్చుకొని ఇప్పటివరకు వేతనాలు ఇవ్వకపోడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆరునెలల వేతనాలు చెల్లించడంతో పాటు పాత కార్మికుల వలె పర్మినెంట్ చేసి అర్హత కలిగిన వారిని వివిధ కేటగిరీలలో ప్రమోషన్లు కల్పించాలన్నారు. దీంతో పాటు 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు.

పోలీసులకు సహకరించాలి

మీర్‌పేట: గణేశ్ నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించే భక్తులు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని మీర్‌పేట పోలీస్‌స్టేషన్ సీఐ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. శోభాయాత్రలో డీజేలు, లౌడ్ స్పీకర్లను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మార్గమధ్యలో ఎక్కడైనా వైర్లు కిందికి వేలాడుతూ ఉన్నట్లయితే ఇనుప, తడిగా ఉన్న వస్తువులతో తొలగించే ప్రయత్నం చేయొద్దని, విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఊరేగింపులో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వలంటీర్లను పెట్టుకోవాలని, ఊరేగింపు సమయంలో చిన్నపిల్లలు వాహనాల కిందికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే సమయంలో పిల్లలను చెరువుల వద్దకు రానివ్వొద్దని, జేబు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పోలీసుల సూచనలు పాటించాలి

చాదర్‌ఘాట్: వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ మురారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనానికి వాడే వాహనం కండీషన్‌లో ఉండాలని, డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలన్నారు. 10 అడుగుల వెడల్పు, 12 అడుగుల కన్న ఎత్తు ఉన్న విగ్రహాలు చాదర్‌ఘాట్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి వెళ్లరాదని మూసారంబాగ్ అంబర్‌పేట రూట్ ద్వారా ట్యాంక్‌బండ్‌కు తరలించాలన్నారు. ఊరేగింపులో డీజేలు, టపాసులు వాడరాదని తెలిపారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



కొలను వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలనును గురువారం కార్పొరేటర్ నర్సింహారెడ్డి పరిశీలించి మాట్లాడారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువు ప్రాంగణం మొత్తం శుభ్రంగా చేసి భక్తుల రాకపోకలకు అనువుగా మార్గాలను సిద్ధం చేశామన్నారు. మంచినీటి సౌకర్యం, వీధి దీపాలు, ప్రథమ చికిత్స సెంటర్‌ను అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్, కిరణ్‌కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



డీసీపీ ప్రవీణ్‌కుమార్

నాగోలు: ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో శనివారం జరిగే నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. భారీ ఎత్తున్న సాగే శోభా యాత్ర సజావుగా సాగేలా పోలీసులు పూర్తిస్థాయిలో కరసత్తు చేస్తున్నారు. రాచకొండ పోలీస్‌లతో పాటు ఇతర జిల్లాల నుంచి బందోస్తుకు రప్పిస్తున్నారు. ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో దాదాపు 1400 సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే సరూర్‌నగర్ చెరువు వద్ద 8 క్రేన్లు, మీర్‌పేట చెరువు వద్ద 3, ఇనాంగూడ చెరువు వద్ద 2, మన్సూరాబాద్, నాగోలు ఇతర ప్రాంతాల్లోనూ క్రేన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతు చేయాలి



రోడ్లను పరిశీలిస్తున్న సహదేవ్‌యాదవ్

చంచల్‌గూడ: బాగున్న రోడ్లపై రోడ్లు వేసే అధికారులు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయడంలో విఫలమవుతున్నారని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్ అన్నారు. గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని గురువారం ఆయన కుర్మగూడ డివిజన్ పర్యటించి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లన్నీ కంకర తేలి గుంతలమయంగా మారాయన్నారు. జీహెచ్‌ఎంసీ తాత్కాలికంగా గుంతలు మూయడంతో భారీ వర్షాలకు రోడ్ల దుస్థితి మొదటికొచ్చిందన్నారు. కేవలం ప్రధాన రోడ్లలో డంబర్ రోడ్లు వేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, యుగేందర్, వరుణ్ పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ల రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న మక్బూల్ జానీ

నాగోలు: చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ మాక్బూల్ జానీ వివరాల ప్రకారం..రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, తిప్పాపూర్ గ్రామానికి చెందిన ముత్త బీరయ్య అలియాస్ అనిల్ (32) ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం, అంకెరెడ్డిపల్లికి చెందిన కమల శ్రీధర్(32) దిల్‌సుఖ్‌నగర్‌లో ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు క్యాబ్ డ్రైవర్లు కావడంతో పరిచయం ఏర్పడింది. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో చోరీలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 1న గౌరెల్లి గ్రామంలో జూపల్లి వీరమ్మ మీసేవలో ఆధార్ అప్‌డేట్ చేసుకొని ఇంటికి వెళ్తుండగా పల్సర్ బైక్‌పై వెనుక నుంచి వచ్చి ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ద్విచక్ర వాహనం నంబర్ గుర్తించి ఇద్దరిని గురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్సైలు శివనాగ ప్రసాద్, డీఎస్సై నర్సింహ, రమేష్, దశరథ్, ఏఎస్సై రవి యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

7న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ పక్షోత్సవాలు

మన్సూరాబాద్: భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్కిస్టు (సీపీఎం) రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి ఫంక్షన్‌హాల్లో తెలంగాణ రైతాంబ సాయుధ పోరాట ఉద్యమ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ సభ్యుడు కీసరి నర్సిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరవుతారన్నారు.

యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధనం



మాట్లాడుతున్న డీసీపీ వెంకటరమణ

ఎల్‌బీనగర్: హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్–2025 పోటీలు గురువారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై యోగాసన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా అనేది ప్రాచీనంగా ఉందని, మన సనాతన ధర్మంలో యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధన అన్నారు. యోగా శరీరం, మనస్సును, ఆత్మను ఏకం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, జగదీష్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఎన్‌రెడ్డి, రవికుమార్, మంజుల, నర్సింహాగౌడ్, మనోహర్‌కుమార్ పాల్గొన్నారు.